

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 18, మే 2025 పేజీలు - 8


# రైతులకు నాణ్యమైన విత్తనాన్ని సకాలంలో అందించడంలో

# డీలర్ల పాత్ర ముఖ్యమైంది : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ జిల్లా బ్యూరో*

రైతులకు నాణ్యమైన విత్తనాన్ని సకాలంలో అందించడంలో డీలర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్లు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ విత్తనం విషయంలో డీలర్లు రైతులను ప్రలోభాలకు గురి చేయవద్దని పారదర్శకత పాటించాలని, ఒకవేళ రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాల విషయంలో డీలర్ల పై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. డీలర్లు రైతులకు ఇచ్చే విత్తనాలను అవసరమైతే కంప సాగర్ లాంటి వ్యవసాయ పరిశోధన కేంద్రాలలో తనిఖీ చేయించుకోవాలని, వాటి నాణ్యతను పరీక్షలు చేయించుకోవాలన్నారు. రైతులు కూడా వారు పొందిన విత్తనాలను పరీక్షించుకోవాలన్నారు. విత్తన డీలర్లు తప్పనిసరిగా షాపు ముందు ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకు విత్తనాలను అమ్మే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ఖచ్చితంగా ఎంఆర్పి ధరకే విత్తనాలను అమ్మాలని చెప్పారు. అలాగే నకిలీ విత్తనాలను, ఇతర ప్రాంతాల నుండి వచ్చి విత్తనాలను అమ్మేవారిని ప్రోత్సహించవద్దని, రైతులకు విత్తనాలను అందించడంలో ఒక డీలర్‌గా కాకుండా, సాటి మనిషిగా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేశారు. కోరమండల్ ఎరువుల కంపెనీ సహకారంతో ఈ-పాస్ యంత్రాలు అందజేస్తున్నందున కోర మండల్ కంపెనీ టెక్నికల్ స్టాఫ్‌ను పెంచాలని, ఎక్కడైనా సమస్యలు వస్తే వెంటనే సమస్యను అధిగమించే విధంగా కృషి చేయాలని తెలిపారు. విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించడం వల్ల శాస్త్రీయ పద్ధతిలో, పారదర్శకంగా రైతులు విత్తనాలు పొందేందుకు అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. విత్తనాలకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆమె వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ రబీ సీజన్లో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యాన్ని పండించిన రెండవ జిల్లాగా నల్గొండ నిలిచిందని, వ్యవసాయ, ఇరిగేషన్, అనుబంధ శాఖలు, డీలర్ల సహకారంతోనే ఇది సాధ్యమైందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఈ రబి సీజన్లో 5 లక్షల 57 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయగా, ఇప్పటివరకు 5 లక్షల 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు






మిగతా 2లో

# తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ర్యాలి నిర్వహించీ సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యమ కళాకారుడు స్వర్గీయ గద్దర్‌కి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని రాజేసింది కళాకారులే అన్నారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఉధృతం కావడంలో కళాకారుల పాత్ర కీలకమన్నారు, కాలికి గజ్జె కట్టి డప్పును సంకన పెట్టుకొని పెళ్ళాం పిల్లల్ని వదిలి ఊరు వాడ తిరిగి సమాజాన్ని మేల్కొల్పింది కళాకారులు అన్నారు, కళాకారుల జీవితం కరివేపాకు లాంటిదని వాడుకొని వదిలేస్తరన్నారు. కళాకారులు లేనిదే ఈ సభా సమావేశం జరగదని, సాంస్కృతిక కళ సారధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు. కళాకారులకు ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాసంలో పెద్దపీట వేస్తామని ఉద్యమ కళాకారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్, ఉద్యమ కళాకారులు నాయకుడు ఏఊరి సోమన్న, దరువు అంజన్న ఉద్యమకారుడు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా నాయకత్వం స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## – తెలంగాణలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల అక్రమాలపై విచారణ జరిపించాలి

## – ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మేడబోయిన మమత

భువనగిరి, మేజర్‌న్యూస్ : మే 21 నుండి 25 వరకు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరుగు జిల్లా నాయకత్వ స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ ఫీజుల పెంచే నిర్ణయాని విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మమత డిమాండ్ చేశారు. ఈరోజు ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు మేడబోయిన మమత హాజరై మాట్లాడుతూ మే 21 నుండి 25 వరకు పట్టణంలో జరుగు జిల్లా నాయకత్వం స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధ్యాపలకులను నియమించకుండా బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయటం కోసం సిలికాన్ వేలి ముద్రలని వేస్తూ అక్రమంగా అధ్యాపలకులు ఎక్కువగా ఉన్నారనే పేరుతో ప్రభుత్వాన్ని ఉన్నత విద్యామండలిని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు మోసం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా అందులో కేవలం పదుల సంఖ్యలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలు మాత్రమే టిఎఫ్ఆర్‌సి నిబంధనలకు అనుగుణంగా అధ్యాపకులు సౌకర్యాలు కలిగి ఉన్నాయి. మిగతా కాలేజీలలో ఎక్కడ కూడా ఆ రూపంలో అనుమతులు లేవు. రీయంబర్స్‌మెంట్‌ను పొందాలనే దరుద్ధేశంతో విద్యార్థులను చేర్పించుకోవటం కోసం కొత్తకొత్త కోర్సుల పేరుతో లక్షల




రూపాయలు ఫీజులు పెంచుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా సుమారు 2 లక్షల 40 వేల నుండి ఒక లక్షా 75 వేల కాలేజీల ఫీజులు పెంచాలని ప్రతి పాదనలు తెలంగాణ అడ్మిషన్ ఫీ రెగ్యులేషన్ కమిటీ (టిఎఫ్ఆర్‌సి)కి ఇచ్చారు. ఇందులో ప్రధానంగా టిఎఫ్ఆర్‌సి దగ్గర ఈ ఫీజులు నిర్ణయించడం కోసం మేము అధ్యాపకుల మీద ఎక్కువగా ఖర్చు పెడుతున్నామని, మౌలిక వసతులు కల్పించిడం కోసం ఖర్చు పెడుతున్నామని చెబుతున్నారు. కొన్ని వందల కోట్ల అవినీతికి పాల్పడే ప్రయత్నం చేస్తున్నారు. దీనితో పాటు సరైన సౌకర్యాలు లేకుండా అలాగే ఒకొక్క ఇంజనీరింగ్ కాలేజిలో 14 లక్షల నుండి 20 లక్షలు అక్రమ డొనేషన్లు తీసుకుంటున్న పరిస్థితి తెలంగాణలో ఉంది.

మిగతా 2లో

# క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలి

## మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్ రెడ్డి



నల్గొండ (రామన్నపేట), మేజర్‌న్యూస్ : క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు పోటీల్లో పాల్గొనాలని మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు, వెల్లంకి ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి కోరారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన సందర్భంగా యువ నాయకులు వేముల విపుల్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో నిర్వహించబోయే జిల్లాస్థాయి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ టోర్నమెంట్‌లో ఆసక్తి గల క్రీడాకారులు ఈరోజు ఆఖరి తేదీ కావున రిజిస్ట్రేషన్ చేసుకొని క్రీడలలో పాల్గొనాలని అన్నారు. రిజిస్ట్రేషన్‌కు సంప్రదించవలసిన నెంబర్లు 8008327576, 6304194634 నెంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత, క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలని తెలిపారు.

# దోటి వెంకన్న కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



చండూర్, మేజర్‌న్యూస్ : ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు,సిపిఐ చండూరు మండల కార్యవర్గ సభ్యులు దోటి వెంకన్న తండ్రి దోటి నరసింహ ఇటీవల కాలంలో మరణించారు. శనివారం చండూరులోని వారి నివాసంలో సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మృతుడు దోటి నరసింహ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య బొల్లగిరి నరసింహ, సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, తిప్పర్తి రాములు, సిహెచ్ ఉషయ్య, ఇరిగి సంజీవ, పల్లె శంకరయ్య, ఎండి జానీ మియా, చెరుకు లింగస్వామి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డీలర్ల పాత్ర ముఖ్యమైంది

(మొదటిపేజీ తరువాయి)

చేశామని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ వచ్చే వానకాలం జిల్లాల్లో 11 లక్షల ఎకరాలు సాగు అవుతుందని అంచనా వేయడం జరిగిందని, 5 లక్షల ఎకరాలలో వరి, 5 లక్షల 40 వేల ఎకరాలలో పత్తి, పండించే అవకాశాలు ఉన్నాయని, అయితే వరితోపాటు, ఇతర పంటలను సాగు చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని, ప్రత్యేకించి 20 వేల ఎకరాలలో కంది సాగు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని డీలర్లు సరైన విత్తనాలను, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని కోరారు. ఈ సీజన్ నుండి ఎరువులన్నింటిని ఈ పాస్ యంత్రం ద్వారా ఇవ్వడం జరుగుతుందని, కోరమండల్ ఫర్టిలైజర్ సహకారంతో జిల్లాలోని 973 మంది విత్తన డీలర్లకు ఈ పాస్ యంత్రాలను అందజేయనున్నామని తెలిపారు. కోరమండల్ ఎరువుల కంపెనీ సిజిఎం వెంకటేశ్వర్లు, విత్తన డీలర్ల సంఘం అధ్యక్షులు నాగేశ్వర రావు, రామ్మూర్తి, రవి, రాజేందర్,హర్ష, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వంద మంది విత్తన డీలర్లకు ఈ పాస్ యంత్రాలను పంపిణీ చేశారు.

# జిల్లా నాయకత్వం స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ఈ రూపంలో ఇంజనీరింగ్ కాలేజీలలో ఉన్న లోపాల మీద సిఎం ఉన్నత స్థాయి కమిటీ సమీక్ష చేసి చర్యలు తీసుకోవాలి. అలాగే ఫీజులు పెంచకుండా తగ్గించే ప్రయత్నం చేయాలి. ఇంజనీరింగ్ కాలేజీల అక్రమాలనన్నింటిని బయట పెట్టి తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులందరికీ ఇంజనీరింగ్ విద్యను అందించే ప్రయత్నం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. శిక్షణ తరగతులకు జిల్లా వ్యాప్తంగా జిల్లా నాయకులు పాల్గొనడం జరుగుతుందని జిల్లా క్లాసులు జయప్రదం కోసం విద్యార్థులు విద్యావేత్తలు ప్రజా ప్రతిని జయప్రదం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్, సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యుడు బుగ్గ ఉదయ్, నరేందర్, హిందు రాణి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ

# పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కరువు



చండూర్, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిబి హామీ పథకం చండూరు మండల కేంద్రంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ మాట్లాడుతూక పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేక ఉపాధి హామీ కూలీలు నానా అవస్థలు పడుతున్నారు పని ప్రదేశాలలో మంచినీరు టెంట్ సౌకర్యం ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్లు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు ఉపాధి హామీ కూలీలకు పారా గడ్డపార తట్ట ఆ పనిముట్లు ఇవ్వాలని అదేవిధంగా పని దినాలు 200 రోజులు కల్పించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజువారి వేతనము 700 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు పని ప్రదేశాలలో ఫొటోస్ స్కానింగ్ విధానాన్ని ఎత్తివేయాలని నాలుగు నెలలుగా ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు రావడం లేదని వారి పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా కూలీల కూడా పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎండి జానిమియా నియోజకవర్గ కార్యదర్శి చెడి బుది ఉషయ్య ఈ సమావేశానికి ఇరిగి సంజీవ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో పి.యాదయ్య, కే.శ్రీనివాస్, కాంపాటి వెంకటయ్య, ఊరుపక్క మల్లయ్య, మల్లయ్య, చంద్రమౌళి, గడ్డం మల్లయ్య, పి.వెంకటేశం, ఏ.జగన్, ఎం.మల్లయ్య, లింగయ్య, నకరికంటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సిఐ హమాలీ వర్కర్స్ సహకార సంఘం భూమి అమ్మకుండా ఆదేశాలు



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః మిర్యాలగూడ ఎఫ్‌సిఐ హమాలీ కార్మిక సంఘం గతంలో కొనుగోలు చేసిన భూమిని జిల్లా సహకారశాఖ అనుమతి లేకుండా అమ్మరాదని జిల్లా సహకార శాఖ అధికారి పత్యానాయక్ ఆదేశాలు జారీచేసినట్లు ఐఎన్‌టియూసి హమాలీ కార్మిక సంఘం అధ్యక్షుడు ధనావత్ చిన్నపాండు తెలిపారు.శనివారం మండలంలోని వెంకటాద్రిపాలెం ఇండ్రస్టియల్ కాలనీ సమీపంలోని కార్మిక సంఘం భూమిని ఆయన పరిశీలించి మాట్లాడారు. గతంలో కొనుగోలు చేసిన భూమిని కార్మిక సంఘం సభ్యులు అనుమతి లేకుండా అమ్మకాలు జరిపినట్లు తాను ఈ ఏడాది మార్చిలో జిల్లా కలెక్టర్‌కు, జిల్లా సహకార శాఖ అధికారికి ఫిర్యాదు చేశానన్నారు. తన ఫిర్యాదుతో విచారణ చేపట్టిన అధికారులు భవిష్యత్తులో భూములు అమ్మేందుకు కార్మిక సంఘానికి అవకాశం లేకుండా ఆదేశాలు ఇచ్చారన్నారు. హమాలీ కార్మిక సంఘం భూములను ఇక మీదట ఎవరికి కొనుగోలు చే సే అవకాశం లేదని వారు తెలిపారు. గతంలో ఏకపక్షగా జరిపిన అమ్మకాల విషయమై తాను మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసిన విషయం ఆయన గుర్తు చేశారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఎఫ్‌సిఐ హమాలీ కార్మిక సంఘం భూముల అమ్మకాల విషయం సమగ్ర విచారణ జరిపి కార్మికులందరికి న్యాయం చేయాలని కోరారు. అక్రమంగా అమ్మకాలు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట మాలోతు శంకర్, తులసిరామ్, చీనా లక్ష్మణ్ ఉన్నారు.

# ఉద్యమాలే ఊపిరిగా పోరాటమే ప్రాణంగా సిపిఐ ప్రయాణం

## – సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్



గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః ప్రజా ఉద్యమాలే ఊపిరిగా ప్రజా పోరాటాలే ప్రాణంగా గత వంద సంవత్సరాలుగా సిపిఐ ప్రయాణిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండలంలోని గానుగబండ గ్రామంలో జరిగిన మండల సిపిఐ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలే అజెండగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని, శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని దున్నేవాడికి భూమి దక్కాలని శ్రమ దోపిడికి వ్యతిరేకంగా బడుగు,బలహీనవర్గాలను ఏకంచేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన పార్టీ సిపిఐ అని ఆయన సగర్వంగా ప్రకటించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పట్ల ఎప్పటికప్పుడు సిపిఐ పార్టీ స్పందించి పోరాటాలు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కోసం, ఎరువులు, విత్తనాలు సబ్సిడి కొరకు,చివరి భూములకు సాగునీరు అందించేందుకు సిపిఐ పార్టీ చేస్తున్న పోరాటం ప్రశంసనీయమని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని, ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన కోరారు. మహాసభకు త్రిపురం సుధాకర్‌రెడ్డి,పోటు పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్ల, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాము, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మందవ వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, పంగ గోవిందు, ప్రజానాట్యమండలి జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు గోపనబోయిన వెంకటేశ్వర్లు,యడ్ల అంజన్‌రెడ్డి, అమరారపు పున్నయ్య,రెమిడాల రాజు, బిళ్ల కనకయ్య పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డప్పు కళాకారుడు సతీష్‌కు సన్మానం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః పిఎం శ్రీ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో విద్యార్థులను తన డప్పుదరువుతో అలరించిన డప్పు కళాకారుడు అమరవరపు సతీష్‌ను శనివారం వాసవిక్లబ్ సభ్యులు అయిత కృష్ణసుమంత్,జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు, కార్యదర్శి వాసు, కోశాధికారి రాము, వనితాక్లబ్ అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి కవితలు ఘనంగా సన్మానించారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు వారు అల్పాహారం పంపిణీ చేశారు.ఎంఈవో సత్యనారాయణరెడ్డి, పాఠశాల హెచ్‌ఎం బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి శిక్షణా శిబిరంలో స్వేచ్ఛగా వారి అభిరుచుల మేరకు ఆటలు, కళలు, యోగ,ధ్యానం వంటి సహ పాఠ్య కార్యక్రమాల అభ్యసనంలో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. తన డప్పుదరువు కళతో ఈ ప్రాంతానికి గుర్తింపు తెస్తున్న అమరవరపు సతీష్ క్యాంపుకు హజరై విద్యార్థులకు డప్పు దరువు మెలకువలు నేర్పడం సంతోషకరమని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి సాంస్కృతిక ప్రగతి సైతం అవసరమన్నారు. కార్యక్ర మంలో శిక్షకులు యాదగిరి,ఉపాధ్యాయులు సైదులు, బాలు,లాల్‌సాహెబ్,సరస్వతీ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# యాక్సిడెంట్ పశువుల గుట్టుచప్పుడు దందా...?

## – ప్రమాదంలో చనిపోయిన కబేళాలను తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం





నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః ప్రధాన రహదారి పై యాక్సిడెంట్‌లో మృత్యువాత పడుతూ, కోలుకోలేని ప్రమాదంలో సజీవంగా ఉన్న ఆవులు,గేదెలను నేరేడు చర్లకు చెందిన ఒక సామాజిక వర్గ యువకులు సిండికేట్‌గా ఏర్పడి ఈజీ మనీకి అలవాటు పడిన కొందరు ప్రమాదం జరిగిన మరుక్షణమే ప్రత్యక్షమై కాపుకాసి వాటి కోసం ఎవరూ రావట్లేదని నిర్ధారించు కున్న తరువాత ట్రాలీఆటో,ఇతర వాహనాలలో కబేళాకు తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మండు వేసవిలో ఎలాగు పంటలు లేవు కాద అవే తిరిగి ఇంటికి వస్తాయని ఆలోచనలో రైతులు వారి పశుసంపదను ఉదయం పాలు పితికిన వెంటనే వదలి వేస్తుండటంతో అవి పచ్చిక కోసం సుదూర ప్రాంతాలకు వెళ్తూ ఒక్కో సమయంలో దారి తప్పి ప్రధాన రహదారిపై వెళ్తూ పెద్ద పెద్ద వాహ నాలకు కనపడకుండా ఉండటంతో ప్రమాదాలు జరుగుతూ వస్తున్నాయి. ఇది ప్రతి సంవత్సరం నిత్యకృత్యంగా మారిపోయింది. లక్షల రూపాయల పశుసంపద అలా వదిలి వేయడంతో ప్రమాదాల భారిన పడి ఆర్థికంగా రైతులు నష్టపోతున్నప్పటికి ఇదే తంతు చాలా సంవత్సరాలుగా కొనసాగుతూ వస్తుంది. గతంలో ఎక్కడ మృత్యువాత పడితే అక్కడే వదిలేసి వెళ్లే పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుతం నేరేడుచర్లలోని కొందరు వ్యక్తులు మిర్యాలగూడతో పాటు ఇతర ప్రాంతాల్లాలోని కొంత మందితో వ్యాపార లావాదేవిలు ఏర్పరచుకుని ప్రమాదం జరిగిన ప్రాంతాకు వెళ్లి, ప్రసారమాధ్యమాల ద్వారా మరిత ఇతర వారి ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని ప్రమాదం జరిగిన మరుక్షణమే అక్కడ వాలిపోయి ఎవరైనా ప్రమాదం జరిగిన పశువుల వద్దకు వస్తున్నారా, వాటి యజమానులు ఎవరైనా ఆరా తీస్తున్నారా అన్న విషయాలు తెలుసుకుని ఎవ రైనా వస్తే వారు వాహనదారులతో సెటిల్‌మెంట్ చేసుకున్నంతరం మధ్య రాత్రి చడిచప్పుడు లేకుండా చనిపోయిన, తీవ్ర గాయాలు పడి కోలుకోలేని స్థితిలో ఉన్న పశువులను వారికి అనుకూలంగా ఉన్న వాహనాలను తెప్పించుకుని బయటకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల చిల్లేపల్లి, రామగిరి, గరిడేపల్లి, నేరేడుచర్ల ప్రాంతాలతో పాటు మరికొన్ని సుదూర ప్రాంతాలకు సైతం వెళ్లి ఇదే వ్యవహారం కొనసాగిస్తూ లక్షలు గడిస్తున్నారు. చాలా మందిలో ఒక ప్రశ్న వెంటాడుతోందని అప్పుడే చనిపోయిన చావుకు దగ్గరగా ఉన్న ఈ పశువులను తీసుకవెళ్లి ఏం చేస్తారనే దానిపై ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా కబేళా గోమాంస విక్రయదారుల వద్దకే వెళ్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక వేళ అలా వెళ్లితే హోటల్స్, పాస్ట్‌ఫుడ్ సెంటర్లే లక్ష్యంగా నాన్‌వెజ్ దందాకు వీటిని ఉపయోగిస్తున్నారా అని అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి. ఇటీవల కాలంలో నర్సయ్యగూడెం ప్రాంతంలో వారం రోజులుగా కనిపించని పాడిగేదె కోసం తిరుగుతున్న క్రమంలో ఒకచోట బురద గుంటలో ఇరుక్కపోయి దాదాపు చావు అంచులకు వెళ్లిన గేదెను రైతు గుర్తించి కాపాడే ప్రయత్నం చేస్తుండగా అమ్ముతారా అంటూ వచ్చిన ఆ సదరు సిండికేట్ వ్యక్తులను రైతు ఎందుకుని ప్రశ్నించగా ఎలాగూ చనిపోతుంది కదా మేము ఎంతో కొంత ఇస్తాం మాకు అమ్మండి అని తెలపడంతో ఈ చనిపోయే పశువులను మాంసం కోసమే వెళ్తున్నారన్న నిజం తేటతెల్లమైంది. అధికారులు వీటిపై ఒక కన్నేసి ఆరోగ్యపరంగా భవిష్యత్తులో ప్రజలు ఇబ్బంది పడకుండా తమ జేబులు నింపుకోవమే ధ్యేయంగా ఇలాంటి నీచమైన పనులకు వడిగడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప వారి నుండి రాబోయే ఆరోగ్య సమస్యలు నియంత్రించలేమని ప్రజలు వాపోతున్నారు.

# వాసవివనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః వాసవివనితాక్లబ్‌ల వారి ఆధ్వర్యంలో గుండా సత్యనారాయణ పద్మావతి కుమార్తె అల్లుడు అయిన అరుణరాము కుమార్తెలు పదవతరగతి సిబిఎస్ ఫలితాల్లో ఉత్తీర్ణులు అయిన సందర్భంగా శనివారం పట్టణంలోని చలివేంద్రం దగ్గర బాటసారులకు పాయసం,పులిహోర పంపిణీ చేయడం జరిగింది.



కార్యక్రమంలో గుండా అరవింద్‌కుమార్, కొత్త లక్ష్మణ్, లక్ష్మీనరసింహారావు,అయిత కృష్ణ సుమంత్, వాసు, చెరుకు రాము, గరిణె జ్యోతి, చెరుకు కవిత, తడకమళ్ల స్వామి, ఉట్కూరు నటరాజ్, కట్టమూరి మధు, అనిల్, జెగిని శ్రీను పాల్గొన్నారు.

# మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన హేమలత



వేములపల్లి,మేజర్‌న్యూస్ః మండల తహసీల్ధార్‌గా హేమలత శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్ధార్ పుష్పలత కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సంర్భంగా ఆమె మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

# మాజీ కౌన్సిలర్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని రాజీవ్ భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు, 5వ వార్డు ఈదులగూడెం మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డిన పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ పాల్గొని నర్సిరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు , బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



తుంగతుర్తి మేజర్ న్యూస్ ః మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్‌హాల్లో శనివారం నిర్వహించిన ఓరుగంటి దీప్తి శ్రీనివాస్‌ల కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, దేవాలయ చైర్మెన్ సంజీవ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఝాన్సీ, బంధుమిత్రులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం వలన పర్యావరణ కాలుష్యం అరికట్టవచ్చు

## మార్కెట్ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి



తుంగతుర్తి మేజర్ న్యూస్ ః మొక్కలు నాటడం వలన పర్యావరణం కాలుష్యం కాకుండా అరికట్టవచ్చని తుంగతుర్తి మార్కెట్ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఓరుగంటి దీప్తి శ్రీనివాస్‌ల కుమార్తె పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. తదనంతరం ఫంక్షన్‌హాల్ ప్రాంగణంలో మొక్కలను నాటి మాట్లాడారు. మొక్కలు నాటడం వలన పర్యావరణ కాలుష్యం కాకుండా అరికట్టవచ్చని అన్నారు. అందువలన భవిష్యత్తు తరాలు భూమిపై మనుగడ సాగించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలవరపు సంఘమిత్ర, రిటైర్డ్ టీచర్ పాలవరపు సంతోష్, మార్కెట్ వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఊరేగింపు సేవలో భక్తులతో ఆలయ ఈవో ఎస్.వెంకట్రావు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శనివారం ఎస్.వెంకట్రావ్ ఐఏఎస్ కార్య నిర్వాహణాధికారి, కమిషనర్ దేవదాయ శాఖ వారు దేవస్థాన క్యూ లైన్లు శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రత మండపం పరిసర ప్రాంతములు పరిశీలన చేసినారు. శ్రీ స్వామి వారి ఊరేగింపు సేవలో భక్తులతో, క్యూ లైన్స్ యందలి భక్తులతో దర్శన వసతులు, దర్శనమునకు పట్టిన సమయము, సదుపాయాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపము వద్ద భక్తుల సౌకర్యార్థము వెంటనే ఏసీలు ఏర్పాటు చేయుటకు మరియు శ్రీ స్వామి వారి వ్రతములో పాల్గొన్న భక్తులకు ప్రస్తుతము ఇవ్వబడుచున్న సామాగ్రి, రవ్వ ప్రసాదముతో పాటుగా అదనముగా శ్రీ స్వామి వారి శేషవస్త్రం (శెల్లా, కనుము) అందజేయుటకు ఆదేశించినారు.

# స్వామివారిని దర్శించుకున్న సీనియర్ అడ్వకేట్

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని తెలంగాణ హైకోర్టు సీనియర్ అడ్వకేట్ , హైదరాబాద్ వాస్తవ్యులు ఏ వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం వారికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ అడ్వకేట్ ఏ.వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం మహా అద్భుతంగా ఉందని అన్నారు. కాకతీయు రాజుల కాలంనాటి విధంగా శిల్పాలకు ప్రాణం పోసే విధంగా అత్యద్భుతంగా ఆలయాన్ని పునర్ నిర్మించారని అన్నారు. స్వామివారిని దర్శించుకుంటే జన్మ జన్మల పుణ్యం లభిస్తుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

సూర్య



# మైనర్లు వాహనం నడిపినా వారిని ప్రోత్సహించిన ఇక్కట్లు తప్పవు



మునగాల, మేజర్‌న్యూస్ : మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే బాధ్యులపై చర్యలు తప్పవని మునగాల సర్కిల్ సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం 3 మండలాలకు సంబంధించిన మైనర్ డ్రైవింగ్ చేసినటువంటి వ్యక్తులు, వారి తల్లిదండ్రులు అందరికీ మునగాల సీఐ ఆఫీసులో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ రామకృష్ణారెడ్డి రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కలిగించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. లైసెన్స్, సి-బుక్, ఇన్సూరెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో 90 శాతం ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చునని చెప్పారు. కుటుంబ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాల పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలను నపడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో విద్యుత్ పరికరాలు అందజేత

### మాజీ ఎంపీటీసీ కర్రే విజయ వీరయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మల్లాపురం అతి ప్రాచీనమైన హనుమాన్ టెంపుల్‌లో విద్యుత్ సరఫరా లేకుండా ఉన్నందున భక్తులు తాజా మాజీ ఎంపీటీసీ కర్రే విజయ వీరయ్య దృష్టికి తీసుకురావడంతో తాను ఉన్నత అధికారులతో మాట్లాడి తన సొంత నిధులతో విద్యుత్ సరఫరాకు సంబంధించిన పరికరాల(వైరు) ఖర్చు మొత్తం భరించి, స్వామివారి గుడికి వచ్చే భక్తులకు సౌకర్యార్థం చేయడం జరిగింది. వీరికి శనివారం శ్రీ హనుమాన్ మాలాధారణ భక్తులు, గ్రామ పురోహితులు లిరామ్మూర్తి శర్మలితో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర నరసయ్య కర్రె పెద్దల్ల గణేష్, కంకల సిద్ధులు, మోటే ఐలయ్య, హనుమాన్ మాలాధారణ భక్తులు పల్లెపాటి సత్యనారాయణ, స్వామి రాజు, స్వామి చందు, స్వామి నాగరాజు, స్వామి జహంగీర్, స్వామి బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మండల నూతన కమిటీ ఎన్నిక



చిట్యాల, మేజర్‌న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చిట్యాలమండల 7వ మహాసభ గుండ్రంపల్లిలో శుక్రవారం జరిగింది. ఈ మహాసభలో మండల కార్యదర్శిగా ఎండి అక్బర్, మండల సహాయ కార్యదర్శిగా జిల్లా సత్యంతో పాటు 13 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రవణ్ కుమార్ తెలిపారు.

# కొంపెల్లి శ్రీవేణి మరణం మహిళలకు తీరని లోటు



చిట్యాల, మేజర్‌న్యూస్ : మహిళలు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే ఐద్వా చిట్యాల పట్టణ మాజీ అధ్యక్షురాలు కొంపెల్లి శ్రీవేణి మరణం మహిళలకు తీరని లోటని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ అన్నారు. చిట్యాలలో శనివారం శ్రీవేణి మృతదేహం పై ఎర్రజెండా కప్పి, పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం, మహిళల సమస్యల పరిష్కారం కోసం పని చేసే కమ్యూనిస్టు కార్యకర్తగా ఉన్నారని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు అరూరి శ్రీను, ఐతరాజు యాదయ్య, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, రాచకొండ శ్యాంసుందర్, కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్, వివిధ ప్రజా సంఘాల, రాజకీయ పార్టీలో నాయకులు జడల చిన్న మల్లయ్య,బోడ శ్రీను, కొంపెల్లి అశోక్, కుకుడాల గోవర్ధన్, ఏళ్ల మారయ్య, బూరుగు గోపి, విజయ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సరఫరా చేస్తాం

### నకిరేకల్ వ్యవసాయ సహాయ సంచాలకులు జానీమియా వెల్లడి



చిట్యాల, మేజర్‌న్యూస్ : వానాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు సరఫరా అయ్యే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపడతారని నకిరేకల్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు జానీమియా అన్నారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో శనివారం వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విత్తనాల, పురుగుమందుల డీలర్స్‌తో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు రైతులకు అమ్మినట్లయితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని, ఎమ్మార్పీ ధరలను మించి అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు మాట్లాడుతూ ప్రతి డీలర్ ఎప్పటికప్పుడు పురుగుమందులు ఎరువుల నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపి నాణ్యత ప్రమాణాలను పరీక్షిస్తామని తెలిపారు. ప్రతి డీలర్ షాపుకు సంబంధించిన రిజిస్టర్‌లను రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు.

# కడుపునొప్పి భరించలేక యువకుడి ఆత్మహత్య

రాజపేట, మేజర్‌న్యూస్ : కడుపునొప్పి బాధ భరించలేక పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజపేట మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన గుంటి అశోక్(43) కడుపు నొప్పితో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స చేయించిన తగ్గలేదని, మే 9వ తేదీన విపరీతమైన కడుపు నొప్పి రావడంతో తన వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం భువనగిరి జిల్లా ఆసుపత్రికి తరలించగా, అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ పేర్కొన్నారు. మృతుడి భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### ఆపరేషన్ సింధూర్ ఆర్మీ అమరవీరుల కుటుంబాలకు

# ఆర్థిక సహాయం అందించి రుణం తీర్చుకోవాలి

### - ఎన్ఎస్‌యుఐ నాయకులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఆపరేషన్ సింధూర ఆర్మీ అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాల రుణం తీర్చుకోవాలని ఎన్ఎస్‌యుఐ నాయకులు కోరారు. శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఎన్ఎస్‌యుఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు భారతదేశం పాకిస్తాన్ మధ్య జరిగిన అనధికార యుద్ధంలో భాగంగా ఆపరేషన్ సింధూర్ సమయంలో ప్రాణాలు అర్పించిన భారత ఆర్మీ అమరవీరుల కుటుంబాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం, విద్యా సహాయం, వారి కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కార్యాలయానికి జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్‌లో ఉత్తరం ద్వారా వినతిపత్రం పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు సురుపంగ చందు, ఎండి.మసూద్, జలీల్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో

# ఘనంగా నిర్వహించిన పిసిసి అధ్యక్షుల పెళ్లిరోజు




భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి గ్రామంలో శ్రీ సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సంధ్య రాణి గార్ల వివాహ మహోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో ఉన్న వయోవృద్ధులకు అన్నదానం పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం చేసి అనాధలకు స్వయంగా అన్నం వడ్డించడం జరిగింది సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ పేద బడుగు బలహీన కుటుంబంలో జన్మించి చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై విద్యార్థి సంఘం ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షునిగా, యూత్ కాంగ్రెస్ జాతీయ నాయకునిగా, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగిన మహేష్, శ్రీయాదగిరి లక్ష్మీనరసింహస్వామి కృపతో అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలను వాళ్ళ కుటుంబానికి కలగాలని, నిర్వహిస్తున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పదవికి భగవంతుడు అండగా ఉండి పేద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గత 40 50 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి ఉండి క్రమశిక్షణగా పని చేస్తున్న కార్యకర్తలకు అండగా ఉండే విధంగా ఎలాంటి అవరోధాలు లేకుండా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను కాపాడాలని కోరారు రానున్న రోజులలో మరి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకోవడం జరిగింది. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పటికల ప్రదీప్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్ డాకురి ప్రకాష్ గ్యాస్ చిన్న దాసరి మధు సాయి అనాధాశ్రమం లోని వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారం టియుడబ్ల్యుజె(ఐజేయు)తోనే

## జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి



నల్గొండ/నకిరేకల్, మేజర్‌న్యూస్ : జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో టీయూడ బ్ల్యూజే ఐజేయు ముందుంటుందని జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గంలో విస్తృత స్థాయి సమావేశం శనివారం శకుంతల ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎంతోకాలంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో టీయూడబ్ల్యూజే ఐజేయు ముందుండి పనిచేస్తుందన్నారు. జర్నలిస్టులు హెల్త్ కార్డు లేక అనారోగ్యాల గురై ఇబ్బందుల పాలవుతున్నారని ఈ విషయం పై రాష్ట్ర నాయకత్వం ముఖ్యమంత్రితో చర్చలు జరిపి హెల్త్ కార్డులు ఇప్పించే విధంగా కృషి చేస్తుందన్నారు. 15 లక్షల వరకు వైద్య సేవలకు హెల్త్ కార్డు ఉపయోగపడే విధంగా, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లతోపాటు బస్సు పాసులు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణించేందుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో చర్చలు అకాడమీ చైర్మన్ కృషి చేస్తున్నారన్నారు. జర్నలిస్టులకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమెల నాగయ్య మాట్లాడుతూ ఈతరం జర్నలిస్టులందరికీ రెండు మూడు రోజులు శిక్షణా తరగతులు ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వాన్ని కోరినట్లు తెలిపారు. అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాలతో పాటు నిర్మాణం చేపట్టి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు వృత్తిలో నైపుణ్యం పెంచుకోవడానికి వృత్తి పట్ల అంకితభావాన్ని కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా యూనియన్ బలోపేతానికి జర్నలిస్టులంతా ఐక్యంగా ఉండాలన్నారు. జర్నలిస్టుల సమస్యల కోసం ఐక్యంగా పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ద్యూటి శ్రీనివాస్, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదురి.యాదగిరి, ఉపాధ్యక్షులు ఏళ్ల బయన్న, సహాయ కార్యదర్శి వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కందగట్ల శ్రీధర్, నల్గొండ టౌన్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్, నకిరేకల్ నియోజకవర్గ బాధ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల సతీష్, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకు సతీష్, ప్రధాన కార్యదర్శి బుడిగె శ్రీనివాస్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ గురుకులాలు

## – జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి

భువనగిరి, మేజర్‌న్యూస్ : విద్యార్థులకు ప్రభుత్వ సంస్థలు దీటుగా ప్రభుత్వ గురుకులాలు విద్యాభ్యాసాన్ని అందా చేస్తున్నాయని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి అన్నారు. శనివారం జిల్లాలోని మైనారిటీ గురుకుల పాఠశాల గోడ పత్రిక ఆవిష్కరణను రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి చేశారు. జిల్లా పరిధిలోని మూడు మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు సంబంధించి గోడ పత్రికను రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాల ఆలేరు (బాలికలు) భువనగిరి (బాలురు) చౌటుప్పల్ (బాలురు)లో ముస్లిం విద్యార్థులకు 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు జరుగుతున్నాయి అని మూడు సంస్థల్లో కూడా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని కాబట్టి ముస్లిం విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యాదయ్య, ఆర్.సి.ఓ గంద్ర శ్రీకాంత్, వివిధ జిల్లా సంక్షేమ అధికారులు నాగిరెడ్డి, శ్యాంసుందర్, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని చైతన్య భారతి విద్యాలయంలో 1997-1998వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం కోదాడ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవన సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యను నేర్పిన గురువులను సన్మానించి పాత జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనాల ద్వారా శబ్ద కాలుష్యం కలిగిస్తే కఠిన చర్యలు

## డీఎస్పీ శ్రీధర్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : ఎవరైనా తమ వాహనాల ద్వారా శబ్ద కాలుష్యం కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో కథ కొద్దిరోజులుగా పలువురు యువకులు బుల్లెట్ల వాహనాల ద్వారా సైలెన్సర్లతో ఇబ్బంది కలిగించే విధంగా నడిపిన వాహనాల సైలెన్సర్లను తొలగించి శనివారం వాటిని రోడ్డుపై రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. వాహనాల నడిపే యువకుల్లో పరివర్తన తెచ్చేందుకే ఈ చర్యలు చేపట్టినట్టు డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శివ శంకర్ నాయక్, ఎస్ఐ రంజిత్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

మునగాల, మేజర్‌న్యూస్ : వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ వాస్తవ్యులు జల్లా నాగేశ్వరరావు హేమలత వివాహ వార్షికోత్సవం సందర్భంగా మునగాల మండల పరిధి లోని ముకుందాపురం గ్రామంలో ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో మధ్యాహ్న అన్న ప్రసాద వితరణ,రుచి ఫ్యామిలీ రెస్టారెంట్ సహకారంతో జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు యస్ యస్ రావు మాట్లాడుతూ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు, సెక్రెటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, డిస్టిక్ ఇంచార్జ్ చల్లా లక్ష్మీ నరసయ్య, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇమ్మడి సతీష్ బాబు, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, అనాథాశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణగిరిలో ఘనంగా వసంతోత్సవ సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు, సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్చారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులు సమర్పించారు.

# నాగం సుధాకర్ రెడ్డికి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలి

## మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగం సుధాకర్ రెడ్డికి మరొకసారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని, జిల్లా సీనియర్ నాయకులను కోరారు. శనివారం మండల పరిధిలోని అలుగునూర్ గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి మండలంలో కాంగ్రెస్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు సాగిన,కాంగ్రెస్ పార్టీ విపత్కర సమయాలలో ఉన్నప్పుడు కూడా వెనుకంజ వేయకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులలో ఏమాత్రం ఉనికి తగ్గకుండా, ఓటు బ్యాంకును కాపాడుకుంటూ వచ్చిన నాయకుడు నాగం సుధాకర్ రెడ్డి అని, పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కాదు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా పార్టీ కోసం పనిచేసేవాడు అసలైన నాయకుడని, అలాంటి లక్షణాలు కలిగిన వ్యక్తి కే నాయకుడిగా ఉండే హక్కు ఉంటుందని కావున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం,జిల్లా సీనియర్ నాయకులు,పెద్దలు మరల నాగం సుధాకర్ రెడ్డి కే మండల అధ్యక్ష పదవిని ఇచ్చి మండల కాంగ్రెస్ పార్టీకి న్యాయం చేయాలని అలాంటప్పుడే మండల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథంలో ఉంటుందని కావున వారినే నాయకుడిగా నియమించాలని వారు కోరారు.

# ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలియజేసిన ఏళ్ల చంద్రశేఖర్

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల ప్రాంత ప్రయాణికుల చిరకాల కోరిక మేరకు దిల్ సుఖ్ నగర్ నుండి చిట్యాల వరకు శుక్రవారం నుండి డీలక్స్ బస్సు సర్వీసులు ప్రారంభమైన సందర్భంగా ఆర్టీసీ యాజమాన్యానికి, నకిరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిలకు చిట్యాల మున్సిపాలిటీ పరిధికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏళ్ల చంద్రశేఖర్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

